ప్రజాజ్యోతి
నిజామాబాద్
కామారెడ్డి
బుధవారం। 30। జూలై। 2025 పేజీలు 6

గురుకుల బాలికల కళాశాలలో రేపు స్పాట్ అడ్మిషన్లు



5

# స్థానికంలో ప్రణాళికలతో ముందుకెళ్లాలి



ఘనంగా నాగ పంచమి

లోపలి పేజీల్లో కథనాలు

4

ఉమ్మడి జిల్లాల కాంగ్రెస్ ప్రతినిధులతో ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్

కామారెడ్డి ప్రతినిధి జూలై 29. (ప్రజాజ్యోతి)

# ఆరోగ్య కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించాలి

4

కామారెడ్డి ప్రతినిధి జూలై 29. (ప్రజాజ్యోతి)



కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



రామారెడ్డి జూలై 29 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండలంఇసన్నపల్లి-రామారెడ్డి ఇరు గ్రామాలలో కొలువై ఉన్న దక్షిణ కాశీగా పిలవబడుతున్న శ్రీ కాలభైరవ స్వామి ని మంగళవారం హైదరాబాద్ నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి దంపతులు స్వామివారిని దర్శించుకుని స్వామి వారికి సింధూర పూజలను నిర్వహించారు.

# కాలభైరవ స్వామి ఆలయంలో హైదరాబాద్ మేయర్

4

# లాభానా సమాజ్ ఎస్టి రిజర్వేషన్లకై మంత్రులతో భేటీ



గాంధారి జులై 29(ప్రజాజ్యోతి ) ఢిల్లీలో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌లను బీజేపీ సీనియర్ నాయకులు డా. పైడి ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర లంబాడీ సమాజ్ అధ్యక్షులు బస్సి తాన్ సింగ్  నాయక్ కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎస్టీ రిజర్వేషన్ల కోసం ఈ సమావేశం జరిగిందని తెలిపారు. కేంద్ర మంత్రులు, ఎంపీలకు తమ రిజర్వేషన్ల డిమాండ్‌తో కూడిన మెమోరాండంను అందజేశామని ఆయన వెల్లడించారు. ఢిల్లీ పార్లమెంట్ సమావేశాల్లో తమకు ఎస్టీ రిజర్వేషన్లు కల్పించాలని కోరారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ బీజేపీ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ దశరథ్ నాయక్, మాజీ ఉప సర్పంచ్ బస్సి నర్సింగ్, గాంధారి సొసైటీ డైరెక్టర్ రాథోడ్ నెహ్రూ, బీజేపీ నాయకులు రామ్ సింగ్, హరి, శంకర్, జమ్ము, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## సన్ రైస్ స్కానింగ్ సెంటర్ పై చర్యలు తీసుకోవాలి

భిక్కనూరు జూలై 29( ప్రజాజ్యోతి)  మండలంలోని కాచాపూర్ కి చెందిన బాధితుడు రాజా గౌడ్, కామారెడ్డి లోని సన్ రైస్ స్కానింగ్ సెంటర్లో తప్పుడు రిపోర్ట్ ఇచ్చారని సోమవారం బిక్కనూరు తహసిల్దార్ సునీతకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు 2018లో బైక్ యాక్సిడెంట్ జరిగిందని, ఆ సమయంలో తన కడుపులోని ప్లీహగ్రంధిని యశోద హాస్పిటల్ లో ఆపరేషన్ చేసి తొలగించడం జరిగిందని, అప్పటినుండి తన ఆరోగ్యం నిలకడగా ఉందని ,2024 నుంచి చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు తలెత్తడంతో ఇటీవల కుటుంబ సభ్యులు కామారెడ్డి లోని ఆదిత్య హాస్పిటల్లో అడ్మిట్ చేశారని, అక్కడి డాక్టర్లు సన్ రైస్ స్కానింగ్ సెంటర్లో టెస్ట్ రాశారని ,ఆ టెస్టులో ఆపరేషన్ చేసి ప్లీహగ్రందిని తొలగించాలని డాక్టర్లు అన్నారని ఆయన వాపోయారు .ఇలాంటి తప్పుడు రిపోర్టులు చూపి రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఇలాంటి రిపోర్ట్ ఇచ్చిన ఆ స్కానింగ్ సెంటర్ ని వెంటనే మూసివేయాలని ఆయన డిమాండ్ చేశారు.



## గాంధారిలో ఘనంగా నాగుల పంచమి వేడుకలు

గాంధారి, జూలై 29(ప్రజాజ్యోతి) గాంధారి మండల కేంద్రంతో పాటు పరిధిలోని అన్ని గ్రామాలలో మంగళవారం నాడు నాగుల పంచమి వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. భక్తులు, ముఖ్యంగా మహిళలు, ఈ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.పండుగ సందర్భంగా ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. మహిళలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. నాగదేవతను పూజించి, పుట్టల వద్ద పాలు, పండ్లు, ఇతర నైవేద్యాలను సమర్పించారు.పూజల అనంతరం, మహిళలు ఇంటికి తిరిగి వచ్చి తమ అన్నదమ్ములకు కళ్లకు నీళ్లు చల్లి, హారతులు ఇచ్చారు. ఈ ఆచారం అన్నదమ్ముల దీర్ఘాయుష్షు, శ్రేయస్సు కోసం పాటించే సంప్రదాయంగా భావిస్తారు. ఈ వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యం లో ఆవు పాల పంపిణీ

బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూలై 29. బాన్సువాడ పట్టణంలోని పెద్ద హనుమాన్ సంగమేశ్వర కాలనీ చౌరస్తా నాగుల పంచమి సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ షేక్ జుబేర్ ఆవుపాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఏటా పంచమి రోజున ఆవుపాలు వితరణ జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాండ్ల కృష్ణ,  చాకలి మహేష్,బోడ రాంచందర్,శంకర్,శివ సూరి,  సంజయ్, పోల్కం గోపాల్,రాంపూర్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



## నాగులచవితి సందర్భంగా ఆవుపాల పంపిణీ



రాజంపేట జూలై 29 (ప్రజా జ్యోతి) నాగులచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని రాజంపేట మండల కేంద్రంలోని శ్రీ పెద్దమ్మ దేవస్థానంలో మంగళవారం బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఆవుపాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమంలో (ఆర్ఎస్ఎస్) కార్యకర్తలు సైతం పాల్గొన్నారు. ఈ సందర్భంగా హిందూ సంప్రదాయాలను కొనసాగించడంలో ఇలాంటి ఆచారాలు ఎంతో ప్రాముఖ్యమైందని కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు. ప్రజలకు నాగులచవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇట్టం చిన్న సిద్ధిరాములు, కోతి గంగాధర్, వేణు తదితరులు పాల్గొని ఆవుపాల పంపిణీ చేశారు. పాలను స్వీకరించిన భక్తులు బజరంగ్ దళ్ కార్యకర్తల సేవాభావాన్ని కొనియాడారు.

# స్పందించిన వైద్య శాఖ... ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటు




రాజంపేట జూలై 29 (ప్రజా జ్యోతి) సీజనల్ వ్యాధులపై ప్రజల్లో నెలకొన్న ఆందోళనకు సంబంధించి జూలై 27న ప్రజా జ్యోతిలో ప్రచురితమైన వార్తకు స్పందనగా, రాజంపేట మండల పరిధిలోని ఎల్లాపూర్ తండా (ఎస్ఎస్ తాండా)లో కొనసాగుతున్న ఉచిత వైద్య శిబిరాన్ని మంగళవారం ఎంపీడీవో బాలకృష్ణ, ఎర్రాపహాడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్ డాక్టర్ క్వాసిమ్, కలిసి పరిశీలించారు. వైద్య బృందం తండాలో ఇంటింటికీ తిరిగి ప్రజల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించడంతో పాటు, విష జ్వరాలు, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. శుభ్రత పాటించాల్సిన అవసరం, దోమల నివారణ, శుద్ధమైన తాగునీటి వినియోగంపై చైతన్యం కలిగించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అన్నీమేరీ, హెచ్ఈఓ నారాయణ, గుండారం వైద్యుడు వినయ్ కుమార్, సూపర్వైజర్ సరస్వతి, ఏఎన్ఎమ్ అలేఖ్య, ఆశా కార్యకర్తలు లత, గంగుబాయి, ఎల్లాపూర్ తండా పంచాయతీ కార్యదర్శి గౌరీ, తదితరులు పాల్గొన్నారు. శిబిరం ద్వారా అనేక మంది గ్రామస్తులకు నాణ్యమైన ఉచిత వైద్య సేవలు అందించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు..

# ఎరువుల దుకాణాలలో తనిఖీ



**పోలీస్ ,రెవెన్యూ, వ్యవసాయ శాఖల ఉమ్మడి తనిఖీలు**

ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిధి జులై 29 పెద్ద కొడపగల్ మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను వ్యవసాయ, రెవిన్యూ,పోలీస్ శాఖల ఉమ్మడి తనఖీ చేపట్టారు.తనిఖీలో భాగంగా ఎరువుల దుకాణలు,గోదాములో నిల్వ ఉన్న ఎరువుల రికార్డులను పరిశీలించారు. అధికారులు తనఖీ చేస్తున్న సమయంలో రైతులు వచ్చి అధికారులకు దుకాణదారులు ఎరువులను అధిక ధరలను విక్రయిస్తున్నారని అధికారుల దృష్టికి తెచ్చారు.సహకార సంఘంలో ఎరువుల కొరత ఏర్పడినపుడు దీన్ని ఆసరా చేసుకుని యూరియా ఒక బస్తా 271 రూపాయలు కాగా 300 నుండి 350 రూపాయలకు అధిక ధరలకు రైతులకు ప్రయివేట్ దుకాణ దారులు ఇష్టం వచ్చినట్లు రైతులను దండుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ...తనిఖీలో రైతుల నుండి వచ్చిన పిర్యాదులను దృష్టిలో పెట్టుకొని అధిక ధరలకు విక్రయించిన దుకాణ యజమానులపై తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి కిషన్ విలేకర్ల సమావేశం నిర్వచించారు.మండలములో ఎరువుల నిల్వలు ఉన్నాయని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఎరువుల కొరత లేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి కిషన్,తహసీల్దార్ దశరథ్, ఎస్సై అరుణ్ కుమార్,పోలీస్ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.



# ఫేస్ గుర్తింపు ద్వారా చేయూత పింఛన్ల పంపిణీ

రాజంపేట జూలై 29 (ప్రజా జ్యోతి) రాజంపేట మండల కేంద్రంలోని తపాలా కార్యాలయాన్ని కామారెడ్డి జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ శోభారాణి మంగళవారం పరిశీలించారు. అడ్వాన్స్డ్ తపాలా సాంకేతికత ద్వారా వేలిముద్రకు బదులుగా ముఖ గుర్తింపు విధానాన్ని వినియోగించి చేయూత పింఛన్ల పంపిణీ చేపట్టారు. లబ్ధిదారులకు ఆధునిక సాంకేతికత ద్వారా వేగంగా, ఖచ్చితంగా సేవలు అందించేందుకు ఈ విధానం ప్రారంభించినట్టు అధికారులు తెలిపారు. ఇది సులభతర సేవల వైపుగా ఓ ముందడుగని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శీఘ్ర తపాలా కేంద్రాధికారి మురళి గౌడ్, శాఖాధికారి వెంకట్రామిరెడ్డి, సిబ్బంది రాము, రవి పాల్గొన్నారు. పింఛన్ పొందిన లబ్ధిదారులు ఈ కొత్త విధానంపై సంతృప్తి వ్యక్తం చేశారు



# కాటేపల్లిలో భూభారతి సర్వే

ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది జులై 29 పెద్ద కొడపగల్ మండలంలోని కాటేపల్లి గ్రామంలో మంగళవారం భూభారతి సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా గిర్దవార్ అంజయ్య మాట్లాడుతూ....కాటేపల్లి గ్రామంలో జరిగిన భూభారతి రెవిన్యూ సదస్సులో 10 మంది రైతులు తమ భూమిని సర్వే చేయాలని దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. సర్వే చేసి నివేదికను తహసీల్దార్ కు సమర్పిస్తామని ఆయన తెలిపారు.ఆయన వెంట సర్వేయర్ వెంకట్ ఉన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లప్ప పటేల్, నాయకులు బోధనం విట్టల్,ఆకుల రాంచందర్,రాజుదేశాయ్, చౌటకూరి క్రాంతి కుమార్ ,యాదవ్ జంగం రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నాగుల పంచమి వేడుకలు

ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది జులై 29 పెద్ద కొడపగల్ మండల కేంద్రముతో పాటు అయా గ్రామాలలో నాగుల పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఉదయం నుండి మహిళలు కొత్త బట్టలు ధరించి పాము పుట్టలు దగ్గరికి వెళ్లి పూజలు చేసి పుట్టలో పాలు పోశారు.ఇంటి వద్ద కూడా పాము ఆకారంలో గోడలకు చిత్రాలు వేసి వాటికి వెండితో చేసిన పాముఖండ్లను అతికించడం వాటికి పూజలు చేస్తూ, నైవేద్యాలు సమర్పించారు.అనంతరం వారి సహోదరులకు పాలతో ఒకసారి,నీళ్లతో ఒకసారి కళ్ళను కడగడం జరుగుతుంది. అనంతరం సహోదరులు వారి అక్క చెల్లెల్లు అన్నదమ్ములకు ఆశీర్వాదం ప్రసాదించి మిఠాయిలు తినిపించుకున్నారు. పండుగ సందర్భంగా గ్రామాలలో సాయంకాలం సమయంలో మహిళలందరూ ఒకచోటకు చేరి బతుకమ్మ పాటలు పాడుతూ ఆటపాటలతో ఒకరికి ఒకరు అలై బలై చేసుకుని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.





# ఆరోగ్య కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించాలి

**కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

కామారెడ్డి ప్రతినిధి జూలై 29. (ప్రజాజ్యోతి) మంగళవారం భిక్కనూరు మండలం జంగంపల్లి పల్లె దవాఖానాను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఓపి, ఏఎన్సి చెకప్, తదితర వివరాలను వాకబు చేశారు. ఆసుపత్రి పరిధిలో తరచు ఫీవర్ సర్వే నిర్వహించాలని, ఎక్కడైనా డెంగ్యూ వంటి వ్యాధులు నిర్ధారణ అయితే వెంటనే వైద్యులను అప్రమత్తం చేసి మెడికల్ క్యాంపులను నిర్వహించాలని ఆదేశించారు. ఆశాల ద్వారా ఏఎన్సి చెకప్, సామ్/మామ్ పిల్లల ఆరోగ్య సంరక్షసక్రమంగా ఉండాలని, మండలంలో ఎక్కడ నీరు నిలువ కాకుండా చూసుకోవాలని, శానిటేషన్ పనులు సక్రమంగా జరగాలని ఆదేశించారు. ఆసుపత్రిలో నిర్వహించే రోజువారీ కార్యక్రమాలను రిజిస్టర్లలో నమోదు చేయడంతోపాటు వాటిని ధృవీకరించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఆలస్యం కాకుండా చూడాలని, ఇసుక, మొరం కొరకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి చంద్రశేఖర్, డిప్యూటీ విద్యాధికారి ప్రభుకిరణ్, ఇతర అధికారులు పాల్గొన్నారు..

# స్థానికంలో ప్రణాళికలతో ముందుకెళ్లాలి

**ఉమ్మడి జిల్లాల కాంగ్రెస్ ప్రతినిధులతో**

**ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్**



కామారెడ్డి ప్రతినిధి జూలై 29. (ప్రజాజ్యోతి) కామారెడ్డి ,నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల కాంగ్రెస్ పార్టీ సమావేశం లో ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మీనాక్షి నటరాజన్ తో పాటు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ సెక్రటరీ విశ్వనాథ్ లు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నిజాంబాద్ జిల్లా ఇన్చార్జ్ అజ్మతుల్లా హుస్సేన్, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ బండి రమేష్, ఉప్పల శ్రీనివాస్, యాదయ్య, డిసిసి కామారెడ్డి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావు, మానాల మోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు, నరేష్ నాయక్ లు పాల్గొన్నారు.

# ఘనంగా నాగపంచమి



రామారెడ్డి జూలై 29 (ప్రజా జ్యోతి) మండల కేంద్రంలోని బద్ది పోచమ్మ ఆలయం వద్ద ఉన్న పుట్టలో మహిళలు భక్తిశ్రద్ధలతో ఆవు పాలతో పూజా నిర్వహించారు. ముఖ్యంగా ఈ యొక్క పండగ నాగ పంచమి గా హిందూ ధార్మిక పరిణామంలో ఒక ముఖ్యమైన పర్వదినం గా నాగదేవతలను పూజిస్తారు. నాగుల పంచమి పాములను దేవతల రూపంలో భావించి, వారికి పాలు, పాయసం, పూజ వస్తువులు అర్పించటం జరుగుతుంది. ప్రకృతికి సమతౌల్యాన్ని కలిగించే జీవిని పూజించడం ఈ పండుగ ముఖ్య ఉద్దేశంపాముల పట్ల భయాన్ని తొలగించడం నాగ పంచమి పండుగ పాముల పట్ల భయాన్ని తగ్గించి, వాటిని పరిరక్షించాలనే సందేశం ఇస్తుంది.వాసుకి, ఆదిశేషుని పూజవేదాల్లోపురాణాల్లో ఆదిశేషుడువాసుకి వంటి నాగులు మహిమాన్వితులు వారు విష్ణువుకు శయనంగా నెత్తిపై అలంకారంగా చెప్పబడతారు. వీరిని పూజించడం వల్ల ఆరోగ్యం, శాంతి కలుగుతుందని ప్రాముఖ్యత మహిళలు నాగ పంచమి రోజున ఉపవాసం చేస్తారు.పాము గుడి దగ్గర, పూజలు చేస్తారు.వర్షాకాలానికి నాగ పంచమి వర్షాకాలంలో వస్తుంది.నాగ పంచమి పర్వదినం పాములను పూజించే పరంపరగా కాకుండా ప్రకృతిని గౌరవించే మన పూర్వికుల ఆలోచనల ప్రతీక ఇది జీవరాశుల మధ్య సమతుల్య జీవనాన్ని ప్రేరేపించే సంస్కృతి భాగం అని అంటారు.

## నాగుల చవితి



జుక్కల్ రూరల్ ప్రజా జ్యోతి జూలై 29 మండలంలోని అన్ని గ్రామాలలో నాగుల పంచమి పండుగ వేడుకలు ఘనంగా మహిళలు సోదరీమణులు నిర్వహించారు ఈ సందర్భంగా మహిళలు కొత్త బట్టలు ధరించి పాము పుట్టల వద్దకు వెళ్లి పూజలు చేసి పుట్టలో పాలు పోసి పూజలు నిర్వహించారు, అన్నదమ్ములకు అక్క చెల్లెళ్లు పాలు, నీళ్లతో కళ్ళు కడిగి పండుగ శుభాకాంక్ష చెప్పుకున్నారు



# కాలభైరవ స్వామి సేవలో హైదరాబాద్ నగర మేయర్

**గద్వాల విజయలక్ష్మి**

రామారెడ్డి జూలై 29 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండలంఇసన్నపల్లి-రామారెడ్డి ఇరు గ్రామాలలో కొలువై ఉన్న దక్షిణ కాశీగా పిలవబడుతున్న శ్రీ కాలభైరవ స్వామి ని మంగళవారం హైదరాబాద్ నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి దంపతులు స్వామివారిని దర్శించుకుని స్వామి వారికి సింధూర పూజలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన మేయర్? కు అర్చకులు, కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయానికి తొలిసారిగా విచ్చేసిన మేయర్? కు ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా కాలభైరవ స్వామి విశిష్టత కాశీ క్షేత్రం తర్వాత ఇసన్నపల్లి-రామారెడ్డి గ్రామాలలో కొలువై ఉన్న స్వామివారు,

కాశీ క్షేత్రం తర్వాత దక్షిణ భారతదేశంలో ఉన్న ఏకైక కాలభైరవ స్వామి ఇక్కడ వెలిశారు. అని స్థానికుల సమాచారం ముఖ్యంగా ప్రతి సంవత్సరం కార్తీక బహులాష్టమి రోజు శ్రీ కాలభైరవ స్వామి జయంతిని ఇక్కడ ఘనంగా జరుపుకుంటారు. ఈ యొక్క ఉత్సవాలకు తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండి కాకుండా ఇతర చుట్టుపక్కల రాష్ట్రాల నుండి భక్తులు భారీ జన సందోహంతో స్వామివారిని దర్శించుకుంటారు అని ఆలయ ఈవో ప్రభు గుప్తా వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీనివాస్ శర్మ, ఆలయ జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, సిబ్బంది.నాగరాజు,భారత్, భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మీనాక్షి నటరాజన్‌ను కలిసిన మహేందర్ రెడ్డి

రామారెడ్డి జూలై 29 (ప్రజా జ్యోతి) తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మాజీ పార్లమెంట్ సభ్యురాలు ఎ ఐ సి సి జనరల్ సెక్రెటరీ మీనాక్షి నటరాజ్ ని, క్యాంప్ ఆఫీస్ లో కలవడం జరిగింది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల గురించి చర్చించడం జరిగింది. పంచాయతీ రాజ్ అభ్యాన్ సంఘటన జిల్లా కన్వీనర్ హెూదాలో పాల్గొనడం జరిగిందని, ప్రతి గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలు,ఎంపీటీసీలు ఎంపీపీలు,జడ్పీటీసీలు, జిల్లా పరిషత్ చైర్మన్లు, మొత్తం కైవసం చేసుకోవాలని చెప్పడం జరిగింది. కామారెడ్డి జిల్లాలో ఎమ్మెల్యేల సహకారంతో సీనియర్ నాయకుల సహకారం తీసుకొని రానున్న ఎన్నిక ల్లో స్థానిక సంస్థల ఎన్నికల లో గెలిపించండి. ప్రతీ కార్యకర్త కళ్ళల్లో ఆనందంగా ఉండాలి తెలంగాణ ఇంచార్జ్ నటరాజ్ మీనాక్షి సూచించడం జరిగింది. తక్షణమే గ్రామాల వారిగా మండలాల వారిగా జిల్లాలో సమీక్ష సమావేశాలు నిర్వహించండి.అని ఆదేశాలు ఇవ్వడం జరిగింది.కామారెడ్డి జిల్లా పంచాయతీ రాజ్ అభ్యాన్ సంఘటన జిల్లా సర్వసభ్య సమావేశం కలదు తెలంగాణ ఇంచార్జ్ సుభాష్ రావడం జరుగుతుంది. తెలంగాణ పంచాయతీ రాజ్ కన్వీనర్ సిద్దేశ్వర కూడా పాల్గొనడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉప అధ్యక్షుడు గి రెడ్డి మహేందర్ రెడ్డి తెలిపారు.




# హిందూ ధర్మాన్ని కాపాడాలి

**బిజెపి మండలాధ్యక్షుడు కుంట రాంరెడ్డి**

సదాశివనగర్ జులై 29 (ప్రజాజ్యోతి) హిందూ దేవాలయాలను పరిరక్షిస్తూ హిందూ ధర్మాన్ని కాపాడాలని, హిందుత్వం కోసం, సమాజం కోసం, హక్కులను పరిరక్షించాలని భారతీయ జనతా పార్టీ సదాశివనగర్ మండల అధ్యక్షులు కుంట రాంరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. హిందూ ధర్మాన్ని కాపాడే ప్రతి ఒక్కరిని గౌరవిస్తామన్నారు. హైదరాబాదులోని ఓ ప్రాంతంలో పెద్దమ్మ ఆలయం ధ్వంసం మరియు కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ హిందువులను ఉద్దేశించి పార్లమెంటులో హింస వాదులుగా వ్యాఖ్యానించిన విధానాన్ని ఆయన ఖండించారు. అధికారం లాలూచీ కోసం హిందూ సమాజం మీద కక్ష కట్టడం దారుణం అన్నారు. హిందువుల మనోభావాలను అస్తిత్వాన్ని దెబ్బతీస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. దేశ ప్రజల్లో హిందూ ధర్మాన్ని వారు కాపాడుకోవాలని రాజకీయాల కోసం హిందూ ధర్మాన్ని అవమానిస్తే ఊరుకోమన్నారు . రానున్న స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో ఓట్ల కోసం రానున్న కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చక్రధర్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు గంగాధర్, గురుడు సాగర్, మండల కార్యవర్గ సభ్యులు మాజీ ప్రధాన కార్యదర్శి రమేష్ రెడ్డి, మండల మాజీ ఉపాధ్యక్షులు మోహన్, మండల కార్యదర్శులు క్యామ నరేందర్, త్రిశెట్టి భాస్కర్ సత్యం రెడ్డి, తిర్మన్పల్లి సీనియర్ నాయకులు పైడి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు
# కేటిఎస్ విద్యార్థి ఎంపిక



గాంధారి జులై 29(ప్రజాజ్యోతి ) కామారెడ్డి జిల్లాలోని ఇందిరాగాంధీ స్టేడియం లో మంగళవారం రోజు అథ్లెటిక్స్ అసోసియేషన్ లో గాంధారి మండలంలోని స్థానిక కేటీఎస్ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి భామన్ గవాస్కర్ (దివాకర్) అథ్లెటిక్స్ అండర్14 విభాగంలో జిల్లా స్థాయిలో సత్తా చాటి రాష్ట్రస్థాయికి ఎంపిక అయినట్లు కే టి ఎస్ ఉపాధ్యాయులు తెలిపారు. తదుపరి ఆగస్టు 3,4 తేదీన హనుమకొండ లోని జే ఎన్ ఎస్ స్టేడియంలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొనవలసి ఉంటుందని వారు తెలిపారు. విద్యార్థి ఎంపిక పట్ల పాఠశాల ప్రిన్సిపల్ పరశు రామ్,డైరెక్టర్ సూరత్ రామ్, హరిసింగ్, విజయ్,పి ఇ టి సురేందర్, అనిల్ ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.

# అభివృద్ధి సూచికల వివరాలు పకడ్బందీగా నిర్వహించాలి

**మండల ప్రత్యేక అధికారి సురేందర్**



నాగిరెడ్డిపేట్,జులై 29(ప్రజాజ్యోతి): గ్రామ పంచాయతీల అభివృద్ధి సూచిక వివరాలను పకడ్బందీగా నిర్వహించి ఈ నెల 31 వరకు వెబ్సైట్ లో పొందుపర్చాలని ఎల్లారెడ్డి డిఎల్పీవో,మండల ప్రత్యేక అధికారి సురేందర్ అన్నారు.మంగళవారం నాగిరెడ్డిపేట మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాల పంచాయతి కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతి అవార్డులకు సంబందించి 14 శాఖలకు సంబంధించిన అధికారుల ద్వారా పూర్తి సమాచారం సేకరించి,డాటా ఎంట్రీలో ఎలాంటి పొరపాట్లు లేకుండా అధికారులకు పంపాలని ఆదేశించారు.గ్రామ పంచాయతీల అభివృద్ధి సూచిక వివరాలను పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు.దీని ద్వారా గ్రామ పంచాయతీలు సాధించిన ప్రగతిని తెలుసుకోవచ్చని ఇది సామాజిక, ఆర్థిక, పర్యావరణ అంశాలలో పంచాయతీల పనితీరును అంచనా వేయవచ్చని తెలిపారు.అలాగే గ్రామ పంచాయతీల ఓటర్ జాబితాలో వార్డుల వారీగా విభజించి ఎలాంటి తప్పులు లేకుండా తయారు చేసి ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకర్ చారి,ఏఈ రాజు,ఎస్ఏ ప్రకాష్ ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లోకి చేరికలు



సదాశివనగర్ జూలై 29 (ప్రజాజ్యోతి) సదాశివనగర్ మండలంలో బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. సదాశివనగర్ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొల్లిపల్లి మహేందర్ రెడ్డి, అడ్లూరు ఎల్లారెడ్డి వి డి సి చైర్మన్ ముదాం సత్యం, శ్రీనివాస్ రెడ్డి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. గత 18 నెలల్లో ఎల్లారెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు నాయకత్వంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజల ఆదరణ పెరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు, ఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ఓసి ద్వారా ఆర్థిక సా యం వంటి అనేక పథకాలు ప్రజలకు అందుతున్నాయని తెలిపారు.

# సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో రేపు స్పాట్ అడ్మిషన్లు

ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది జులై 29 పెద్ద కొడపగల్ మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో ఈ నెల 31 వ తేదీ ఉదయం తొమ్మిది గంటల నుంచి ఒంటి గంటవరకు ఎంపీసీ, బైపిసి గ్రూపులలో మిగిలిపోయిన సీట్లను స్పాట్ అడ్మిషన్లు జరుపబడునని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్ సునీత ప్రకటనలో తెలిపారు.2025 మార్చిలో పదవ తరగతిలో ఉత్తీర్ణులై, గ్రామీణ ప్రాంతం వారి ఆదాయం 1.5 లక్షలు, పట్టణ ప్రాంత వారి ఆదాయం రెండు లక్షలు ఉన్న విద్యార్థులు పదవ తరగతి మెమో , టీసీ,కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను ఒక్క సెట్ జిరాక్స్ తీసుకొని స్పాట్ అడ్మిషన్ కొరకు రాగలరని తెలిపారు.అర్హత కలిగిన విద్యార్థులు కళాశాలకులో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.





## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

నాగిరెడ్డిపేట్,జులై29(ప్రజాజ్యోతి): రాష్ట్ర స్థాయి పరుగు పందెం పోటీలకు మండలంలోని బొల్లారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎంపికైనట్లు పీఈటి సుకుమార్ గౌడ్ తెలిపారు.జిల్లా కేంద్రంలో నిర్వహించిన అండర్ 16,60 మీటర్ల పరుగు పందెంలో పాఠశాలకు చెందిన విద్యార్థి అశ్వినీ విజయం సాధించి వచ్చే నెల వరంగల్ జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైందని,పీఎం శ్రీ బహుమతిని విద్యార్థికి అందించినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా విద్యాధికారి రాజు,ఇంటర్ నోడల్ అధికారి షేక్ సలాం,అథ్లెటిక్స్ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 5న కామారెడ్డిలో సన్నాహక సభ

నాగిరెడ్డిపేట్,జులై29(ప్రజాజ్యోతి): పెన్షన్ దారుల కు అండగా నిలబడి ప్రభుత్వ మోసాన్ని ఎండగడుతామని ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా ఇంఛార్జి మంథని సామ్యెల్ మాదిగ అన్నారు. మంగళవారం మండలంలోని చీనూర్ గ్రామంలో వికలాంగులు, వృద్దులు, వితంతువుల, చేయూత పెన్షన్ దారుల సమావేశం నిర్వహించడం జరిగింది, పెన్షన్ దారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.ఆగష్టు 5 న కామారెడ్డి లో వికలాంగులు, చేయూత పెన్షన్ దారుల సన్నాహక సభ నిర్వహించడం జరుగుతుందని, ముఖ్య అతిథిగా పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ హాజరవుతారని అన్నారు.



అవయవలోపాలతోఎలాంటి పనులుచేసుకోలేకున్నవారికి, కన్న తల్లిదండ్రులకు, తోడబుట్టిన వారికి,జీవితభాగస్వాములైనవారికి,ఇటు కుటుంబంలో,అటు సమాజంలో వివక్షతకు గురి అవుతున్నరని, వికలాంగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం బాధాకరం అని అన్నారు.అధికారం లోకి వచ్చిన వెంటనే వికలాంగుల పెన్షన్ 6 వేలు,ఇతర చేయూత పెన్షన్ దారుల పెన్షన్ 4 వేలు పెంచుతామని హామీ ఇచ్చి అధికారం లోకి వచ్చి 18 నెలలు గడిచినా ఇచ్చిన హామీని అమలు చేయకుండా, పెంచిన పెన్షన్ లను ఇవ్వకుండా మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ మోసాన్ని ఇక ప్రజల్లో ఎండగడుతామని పెన్షన్ దారుల అందరికీ అండగా నిలబడుతామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తొంట సాయిలు మాదిగ, సీనియర్ నాయకులు కంతి పద్మారావు మాదిగ, మాసగల్ల రాములు,బాతుల మల్లేశం,జోగోల్ల వీరయ్య దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగుల పంచమి వేడుకలు

నాగిరెడ్డిపేట్,జులై29(ప్రజాజ్యోతి): నాగుల పంచమి సందర్భంగా మండల కేంద్రంలోని నల్ల పోచమ్మ ఆలయం భక్తుల సందడితో కళకళలాడింది. ఉదయం నుండి భక్తులు ఆలయానికి చేరుకుని, నాగదేవతలకు పాలు, జొన్న ప్యాలలు సమర్పిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పరిసరాలు శోభాయమానంగా అలంకరించబడి, భక్తుల ఆరాధనలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. స్త్రీ, పురుషులు, పిల్లలు ఉత్సాహంగా పాల్గొని, నాగదేవతల ఆశీస్సులు పొందేందుకు పుష్పాలు, పసుపు, కుంకుమలతో పూజలు చేశారు. స్థానికులు ఈ పవిత్ర కార్యక్రమం ద్వారా శాంతి, సౌభాగ్యాలను కోరుకున్నారు.





## కేంద్ర మంత్రిని కలిసిన బీజేపీ రాష్ట్ర నాయకుడు

నాగిరెడ్డిపేట్,జులై29(ప్రజాజ్యోతి): ఎల్లారెడ్డి నియోజకవర్గంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించి విజయ డంక మోగిస్తానని రాష్ట్ర బిజెపి నాయకులు పైడి ఎల్లారెడ్డి అన్నారు. మంగళవారం ఢిల్లీలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి,మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు,బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావులతో మంగళవారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని నియోజకవర్గంలో అన్ని జెడ్పిటిసి,ఎంపీపీ స్థానాలను బిజెపి కైవసం చేసుకునేలా కృషి చేయాలని సూచించినట్లు వారు తెలిపారు.

## భరత్ రాజ్‌కు గోల్డ్ మెడల్



ప్రజా జ్యోతి బిక్కనూర్ (29) బిక్కనూర్ మండల కేంద్రానికి చెందిన భరత్ రాజ్ కామారెడ్డి ఇందిరాగాంధీ స్టేడియంలో జరిగినటువంటి పరుగు పందెంలో ఎనిమిది వందల మీటర్ల పరుగు పందెంలో గోల్డ్ మెడల్ సాధించారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. గ్రామస్తులు అభినందించారు.

## ఘనంగా నాగుల పంచమి

ఎల్లారెడ్డి జూలై-29(ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డి పట్టణంలో మంగళవారం నాగుల పంచమి సందర్భంగా భక్తిమయ వాతావరణంలో వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించుకున్నారు. పట్టణ కేంద్రంలోని ప్రసిద్ధ ముత్యాల పోచమ్మ ఆలయంలో మహిళ భక్తుల సందడితో కళకళలాడింది. ఉదయం నుండి మహిళ భక్తులు ఆలయానికి చేరుకుని, నాగదేవతలకు పాలు, జొన్న ప్యాలలు సమర్పిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పరిసరాలు శోభాయమానంగా అలంకరించబడి, భక్తుల ఆరాధనలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. స్త్రీ, పురుషులు, పిల్లలు ఉత్సాహంగా పాల్గొని, నాగదేవతల ఆశీస్సులు పొందేందుకు పుష్పాలు, పసుపు, కుంకుమలతో పూజలు చేశారు. స్థానికులు ఈ పవిత్ర కార్యక్రమం ద్వారా శాంతి, సౌభాగ్యాలను కోరుకున్నారు.





## ఘనంగా నాగుల పంచమి

బీబీపేట మండల్ ప్రజా జ్యోతి జూలై 29 బీబీపేట మండల కేంద్రంలో మహిళలు ఘనంగా నాగుల పంచమి వేడుకలు నిర్వహించారు. మహిళలు నాగుల పంచమి సందర్భంగా ఉదయం నుండి పుట్ట దగ్గరకు వెళ్లి పుట్టలో పాలు పోసి ముక్కులు తీర్చుకున్నారు. మండలంలోని ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని మరియు పంటలు సమృద్ధిగా పండాలని మొక్కు కొని నాగులమ్మకు పాలు పోసి పూజలు ఘనంగా నిర్వహించారు.



## అటవీశాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీ

రామారెడ్డి జూలై 29 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం అటవీశాఖ ఆధ్వర్యంలోఇంటర్నేషనల్ టైగర్ డే 2025 సందర్భంగా.జూనియర్ కాలేజీ లో వ్యాస రచన పోటీని నిర్వహించారు. పులిపై ప్రత్యేక ప్రాధాన్యతతో వన్యప్రాణులపై అవగాహన కల్పించడానికి అవగాహన కార్యక్రమాలను వివరించారు. మానవ - జంతువుల సంఘర్షణను నివారించడానికి చర్యల పై అవగాహన సదస్సు నిర్వహించరు.వి.వేను, భరణ్ ఎఫ్ ఎస్ ఓ రామారెడ్డి, మమత ఎఫ్ ఎస్ ఓ రెడ్డిపేట్, వేదానంద చారి ఎఫ్ ఎస్ ఓ స్పెషల్ డిప్యూటీ, ఎం. శాంతి చరణ్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కన్నాపూర్, మోహన్ ఎఫ్ బి ఓ రెడ్డిపెట్, ఎన్. నవీన్ కుమార్ ఎఫ్ బి ఓ, రెడ్డి పెట్, కే యాదగిరి ఎఫ్ బి ఓ ఇసనపల్లి, అదేవిధంగా జూనియర్ కాలేజీ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా నాగుల పంచమి వేడుకలు

రెంజల్,జూలై 29 (ప్రజాజ్యోతి) హిందూ మత సంప్రదాయంలో అనాదిగా వస్తున్నా ఆచారంలో ముఖ్యమైన ఘట్టం ప్రకృతి మరియు జీవరాసులను ఆరాధించే పండుగలలో ఒక్కటి నాగపంచమి. నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలంలోని ఆయా గ్రామాలలో నాగుల పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా మండలం లోని పలు గ్రామల మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆవు పాలను సేకరించారు. అనంతరం ఆడపడుచులు నాగ సమేత ఆలయాల్లో పూజలు చేసి పుట్టలో పాలు పోసి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకుని ప్రకృతి వైపరీత్యాలు తలెత్తకుండా సకల జనులు సంతోషంగా ఉండాలని నాగ దేవతలను వేడుకున్నారు. ఆడపడుచులు ఒకరికొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ శ్రావణమాసంలో శుక్ల పంచమి రోజున నాగపంచమి వేడుకలను నిర్వహిస్తారని పేర్కొన్నారు.నాగపంచమి రోజున నాగ దేవతలను పూజిస్తే వంశాభివృద్ధి,సంతాన ఫలం లభిస్తుందని అన్నారు.ప్రతి ఒక్కరిపై నాగదేవత ల కటాక్షం కలిగి ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరారు.